
శివశక్తి అనుగ్రహపీఠంలో పూజలు నిర్వహిస్తున్న సిద్ధగురు రమణానందమహర్షి

## ఆలోచనలను బట్టే దైవానుగ్రహం

**• సిద్ధగురు రమణానందమహర్షి**

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 7 : మన ఆలోచనలను బట్టే దైవానుగ్రహం ఉంటుందని, ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని సిద్ధగురు రమణానందమహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి పరిధిలోని శివ శక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో గురువారం దశ మహాభైరవుల తాంత్రిక సిద్ధ గురువుల ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థాన్ని విడిచిపెట్టి, తోటివారికి సహాయం చేసే గుణం కలిగి ఉంటే దైవానుగ్రహం కలుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి

## స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**• ఎంపీపీ రవీందర్‌రెడ్డి**

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 7 : గ్రామాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహించిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా నర్సరీల పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల రికార్డులను సోషల్ ఆడిట్‌లో సమర్పించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఎంపీఓ పరాంకుశరావు, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

**• ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 7 : అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఎంపీడీఓ జి.నరేందర్‌రెడ్డి సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నర్సరీల్లో ప్రతి మొక్కనూ సంరక్షించాలన్నారు. అంతేకాకుండా ప్రతి కూలీకి పని కల్పించాలని ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లలో వేగవంతంగా ముందుకుసాగాలని, నూరుశాతం పన్నుల వసూలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏపీఓ బాలస్వామి, ఈసీ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

**• చేనేత సేవా కేంద్రం ఏడీ పుగలేందర్**


శిక్షణలో పాల్గొన్న వారికి ఫైల్ అందిస్తున్న చేనేత సేవా కేంద్రం ఏడీ పుగలేందర్

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 7 : మారుతున్న కాలానుగుణంగా చేనేత కార్మికులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని చేనేత సేవా కేంద్రం ఏడీ పుగలేందర్ అన్నారు. గురువారం పట్టణంలో కేంద్ర ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ, చేనేత అభివృద్ధి కమిషనర్, చేనేత సేవా కేంద్రం సంయుక్తంగా చేపట్టిన చేనేత కార్మికులకు 45 రోజుల శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న కార్మికులకు రోజుకు రూ.300 స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో 23 మంది కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బాలాజీ వీవర్ సర్వీస్ సెంటర్ ఏడీ పవన్‌కుమార్, డీఎస్‌ఆర్ వీవర్స్ ప్రతినిధి దోర్నాల శేషగిరి, శిక్షకుడు భోగ బాలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో ప్రభుత్వ ఉద్యోగికి జైలుశిక్ష

సూర్యాపేట లీగల్, డిసెంబర్ 7 : చెల్లని చెక్కు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగికి సంవత్సరం సాధారణ జైలుశిక్ష, జరిమానా విధిస్తూ సూర్యాపేట ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కె.సురేశ్ గురువారం తీర్పునిచ్చారు. నడిగూడెనికి చెందిన వల్లా రాజశేఖర్(35), కట్టా దయాకర్ స్నేహితులు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న రాజశేఖర్ తన అవసరాల నిమిత్తం దయాకర్ వద్ద 2017 ఏప్రిల్ 24న రూ.70వేలు, 2018 డిసెంబర్ 27న మరో రూ.3లక్షలు అప్పుగా తీసుకున్నాడు. దయాకర్ తిరిగి డబ్బులు ఇమ్మని అడిగితే రూ.4,45,000కు చెక్కు ఇచ్చాడు. బ్యాంకులో వేయగా డబ్బులు లేని కారణంగా చెక్కు చెల్లలేదు. బాధితుడు న్యాయవాదితో నోటీస్ పంపగా డబ్బులు చెల్లించలేదు. దాంతో బాధితుడు కోర్టును ఆశ్రయించగా.. గురువారం సాక్షులను విచారించిన న్యాయస్థానం నేరం రుజువు కావడంతో రాజశేఖర్‌కు సంవత్సరం సాధారణ జైలు శిక్ష, రూ.8.90లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, చెల్లించని పక్షంలో అదనంగా మరో 3నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పునిచ్చారు.

## తపాలా ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల, డిసెంబర్ 7 : గ్రామీణ తపాల ఉద్యోగులు ఈ నెల 12నుంచి చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో గురువారం సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి.నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులకు 8గంటల పని, పెన్షన్‌తో సహ అన్ని ప్రయోజనాలు కల్పించాలన్నారు.

## నేడు వలిగొండ మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

వలిగొండ, డిసెంబర్ 7 : మండలంలోని లోతుకుంట, సుంకిశాల, దాసిరెడ్డిగూడెం ఇండస్ట్రియల్ ఫీడర్, వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయినగర్ కాలనీలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ మచ్చేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.


కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

## మట్టపల్లిలో ఘనంగా నిత్య కల్యాణం

మఠంపల్లి, డిసెంబర్ 7 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనర్సింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# యాసంగిలో వేరుశనగ సాగు మేలు


గరిడేపల్లి మండలంలో వేరుశనగ సాగు

గరిడేపల్లి, డిసెంబర్ 7 : యాసంగిలో వేరుశనగ సాగు మేలైనది. వానాకాలంలో వర్షాధారంగా, యాసంగిలో నీటి పారుదల కింద సాగు చేయవచ్చు. సాగర్ ఆయకట్టులో ఈసారి నీరు ఇబ్బందికరంగా ఉన్నందున రైతులు తమకున్న కొద్దిపాటి నీటి వనరులతో యాసంగిలో వేరుశనగ సాగు మంచి ఫలితాలు ఇస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. వేరుశనగ సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త దొంగరి నరేశ్ వివరించారు. అదనపు సమాచారం కోసం 9290615952 నంబర్‌ను సంప్రదించవచ్చు.

**నేలల ఎంపిక :** వేరుశనగ పంటకు నీరు త్వరగా ఇంకే తేలిక నేలలు చాలా అనుకూలము. సేంద్రియ పదార్థము తగినంతగా ఉండి కాల్షియం, గంధకము ఉండే భూములు శ్రేష్ఠమైనవి. ఉదజని సూచిక 6 నుంచి 7.5వరకు ఉన్న నేలలు మంచివి. ఎక్కువ బంకమన్ను గల నల్లరేగడి నేలల్లో పంట వేయకూడదు.

**నేల తయారీ :** వేసవిలో లోతు దుక్కులు చేయడంతో పంటను నష్టపరిచే కీటకాలు, తెగుళ్ల ఉధృతిని తగ్గించవచ్చు. విత్తే ముందు నేలను మెత్తగా దుక్కి చేసి చదును చేయాలి.

**విత్తన మోతాదు :** గింజ బరువు, విత్తే సమయము బట్టి విత్తన మోతాదు మారుతుంది. యాసంగికి ఒక ఎకరానికి 60నుంచి 70కిలోలు విత్తాలి.

**విత్తు దూరం :** నీటి పారుదల కింద యాసంగి పంటలో గుత్తి రకాలకు 22.5x 10 సెం.మీ, తీగ గుత్తి రకాలకు 22.5x 15 సెం.మీ దూరం విత్తుకోవాలి.

**విత్తు పద్ధతి :** విత్తనాన్ని గొర్రుతో గానీ లేక నాగలి చాళ్లలో గానీ లేక ట్రాక్టర్‌తో నడిపే విత్తు యంత్రంతో గానీ విత్తాలి. విత్తే సమయంలో నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు 5సెం.మీ లోతు మించకుండా విత్తుకోవాలి. ట్రాక్టర్ డ్రిల్‌ను వాడినట్లైతే తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవడమే కాక ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చు.

**ఎరువుల మోతాదు :** భూసార పరీక్షలు అనుసరించి ఎరువుల మోతాదును నిర్ణయించుకోవాలి.

**సాగునీటి యాజమాన్యం :** సంవత్సరం వర్షపాతం 400–450 మి.మీ ఉన్న ప్రాంతాలు వేరుశనగ సాగుకు అత్యంత అనుకూలం. తేలిక నేలల్లో 8,9 తడులు పెడితే సరిపోతుంది. విత్తే ముందు నేల బాగా తడిసేటట్లు నీరు పెట్టి తగినంత తేమ ఉన్నప్పుడు విత్తనం వేయాలి. రెండో తడిని విత్తిన 20నుంచి 25రోజులలో (మొదటి పూతలో) ఇవ్వాలి. అనంతరం నేల స్వభావాన్ని బట్టి 8నుంచి 10రోజులకో మారు నీటి తడి ఇవ్వాలి. ఆఖరి తడి పంట కోతకు 15రోజుల ముందు ఇవ్వాలి. ఊడలు దిగే దశ నుండి కాయలు ఊరే దశ వరకు (విత్తిన 45–50రోజుల నుంచి 85–90 రోజుల వరకు) సున్నితమైనది. కనుక ఈ దశలో నీరు సక్రమంగా తగు మోతాదులో కట్టుకోవాలి. నీటిని స్ప్రింకర్ల ద్వారా అందిస్తే 25% నీటి ఆదాతో పాటు దిగుబడి పెరుగును.

**• తగినంత తేమ ఉన్నప్పుడే విత్తుకోవాలి**
**• అవసరాన్ని బట్టి ఎరువులు వాడాలి**
**• సాగులో స్ప్రింకర్ల వాడకంతో నీటి పొదుపు**

**మెలకువలతోనే అధిక దిగుబడులు**



యాసంగి పంటగా సాగు చేసే వేరుశనగలో చిన్న చిన్న మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చు. నేలను తయారు చేశాక విత్తడానికి ముందు విత్తన శుద్ధి చేసి సూచించిన దూరంలో విత్తుకోవాలి. తర్వాత అవసరం మేరకు ఎరువులు వేస్తూ నీటి తడులను ఇస్తే మంచి దిగుబడులను పొందవచ్చు. నీటిని స్ప్రింకర్‌తో అందిస్తే నీరు పొదుపు కావడమే గాక మంచి దిగుబడులు సాధించవచ్చు.

– దొంగరి నరేశ్, కేవీకే శాస్త్రవేత్త, గడ్డిపల్లి


**B.P.Ed (2023-2024)**
For Management Seats
**Dr.MMR COLLEGE OF PHYSICAL EDUCATION**
Thangadepally, Choutuppal, Yadadri Bhongir Dist. -508252
Contact No.9390964913

**Dr.MMR COLLEGE OF PHYSICAL EDUCATION**
Thangadepally, Choutuppal, Yadadri Bhongir Dist. Contact No.9390964913
**M.P.Ed SPOT ADMISSION**

| S.NO | RANK | H.T.NO | NAME |
|---|---|---|---|
| 1 | 66 | 57014640019 | Kareem Khan |
| 2 | 78 | 57258480009 | Bandapelli Saicharan |
| 3 | 95 | 57258480024 | Ankushavalimd |
| 4 | 135 | 57079440099 | Kodari Shirisha |
| 5 | 187 | 57080280327 | B.Madhava Chary |
| 6 | 283 | 57096850001 | Singathi Soujanya |
| 7 | 833 | 57080280118 | Gugulothu Nagesh |

The above said M.P.Ed students have not attended to the college till today, so you have to report at the college 0n 07.12.2023, if you have not reported your admission will be cancel and spot admission will be conducted on 08.12.2023, the eligible candidates of CPGET-2023 for spot admission will attend to the college with all original certificates and tuition fee pay on 08.12.2023.
Principal